

# పిడుగులు

- వంగర లక్ష్మీకాంత్

గుబురుగా అడవి. మధ్యలో మాను. ఆ మాను తొర్రలో ఒక పిల్లలకోడి ఉంది.

కోడి పిట్ట జాతికి చెందింది. అందుకే దాని ముక్కు చాలా బలంగా, పదునుగా ఉంది. పక్షులన్నీ ఆకాశంలోకి ఎగిరిపోగా కోడి మాత్రం నేలమీదే మిగిలిపోయింది.

కోడి పిల్లల్ని వెంటేసుకుని తిప్పుతూ ఉంటుంది. పిల్లలు పెద్దవుతున్న కొద్దీ ఆహారం చాలటం లేదు. ఎక్కడ చూచినా, నక్కలు, పిల్లులు, పాములు, ముంగిసలు, గ్రద్దలు.... వీటితో ప్రతిక్షణం ప్రమాదం పొంచి ఉంది. అందువల్ల పిల్లల్ని ఇంట్లో వదిలేసి దూరంగా పోయి అదనంగా మేత తెచ్చిపెడుతుంది.

తల్లికి పిల్లలంటే ఎంతో ప్రేమ. తన ఐదుగురు పిల్లల్ని "నా పంచరత్నాలు" అని మురిపెంగా పిలుచుకుంటుంది. కోపం వచ్చినప్పుడు మాత్రం "పెంకి పిల్లలు... అల్లరి మూక..." అంటుంది.

తల్లి బయటకు పోతూ "పిల్లల్లారా! జల్లల్లారా! తలుపేసుకోండ్రా" అని చెబుతుంది. "పిల్లులు, పాములు, నక్కలు, గ్రద్దలు మన శత్రువులు జాగ్రత్తగా ఉండండిరా" అంటుంది.

ఒక రోజున ఒక నక్క వీటిని చూసింది. మనసు పడింది. నోరూరింది. చొంగ కార్చుకుంది. మూతి నాక్కుంది. "లడ్డూల్లాగున్నాయి! తినకుంటే బతికి ఎందుకు!?"

ఒక రోజు ఎప్పటిలాగానే తల్లి మేతకెళ్ళింది. నక్క తలుపు తట్టింది. ఎంతకీ తలుపు తెరచుకోలా... తలుపు సందుల్లోనించి చూసింది. అందంగా... బలంగా... కోడి పిల్లలు. నోరూరింది.

అంతలో తల్లి రావటంతో పొదల్లోకి నక్కింది నక్క.

"పిల్లల్లారా! జెల్లల్లారా! నా పంచరత్నాల్లారా! రండిరా రండి! మీకు మేత తెచ్చాను... తలుపు తీయండ్రా" అని కేకేసింది తల్లి. టక్కున తలుపు తెరచుకుంది. బిల బిలమంటూ ఎగురుకుంటూ వచ్చాయి పిల్లలు. నెత్తిమీద, నడుంమీద, రెక్కలమీద, తోకమీద ఎక్కేశాయి.

తల్లికి ఎంత సంబరమేసిందో. "నా బిడ్డలు ఎంత ఆకలితో ఉన్నాయో" అని అన్నింటికీ మేత అందించింది. ఆనందంతో గంతులు వేశాయి. పిల్లలు తోకలో, రెక్కల్లో, ఈకల్లో తలలు పెట్టి ముద్దు ముద్దుగాముక్కుతోగీకాయి.

నెత్తిమీద ఎక్కిన చిన్నది మాత్రం గారాల పట్టి, వట్టి పెంకిది. "నీ ముక్కు గద్ద ముక్కురా తల్లీ" అంటుంది. దానికి కోపం వచ్చిందంటే పీకి పెడు తుంది. నిజంగా దానికి ప్రేమ పుట్టినా మిగిలినవన్నీ భయంతో పరిగెత్తాల్సిందే! అది ఇప్పుడు ప్రేమతో తల్లి పేలు చూస్తుంది. దొరికిం దాన్ని దొరికినట్లు కొరికే స్తుంది. "దిగిరారా చిన్నా" అంది తల్లి.

నక్కి చూసే నక్కకు మనసు ఆగటంలేదు. కాలు నిలవటం లేదు. కాని తల్లి గుడ్లు పీకేస్తుందేమోనన్న భయం కదలనీయటం లేదు.

వెన్నెల్లో ఆడినంతసేపు ఆడి, తిరిగినంత సేపు తిరిగి, చెప్పుకున్నన్ని కబుర్లు చెప్పుకుని ఇంట్లోకి వెళ్ళిపోయాయి. వాటి వెనకాలే లోపలికి జొరబడాలని వెళ్ళింది. కాని అప్పటికే తలుపు మూసుకుంది. ఇంకేం చేస్తుంది నక్క. కాళ్ళీడుసుకుంటూ వెళ్ళిపోయింది.

ఆకలేమో మండిపోతుంది. అయినా పిట్ట మాంసం తినకుండా నిద్రెలా పడుతుంది! నిరాశగా నిట్టూర్చింది. అంతలోనే ముఖంలో సంతోషం.

"పిల్లల్లారా! జెల్లల్లారా! నా పంచరత్నాల్లారా! రండిరా! రండి! మీకు మేత తెచ్చాను. తలుపు తీయండ్రా!" అంటూ అరచింది నక్క దాని అరుపు, దానికే అసహ్యంగా ఉంది. అయినా పట్టువిడువకుండా పదే పదే పలికింది. పలుకగా పలుకగా పలుకు పంచదార చిలుకైంది. ఇంకేం, ఎగిరి గంతేసింది. పిట్టమాంసం తిన్నంత సంబరమేసింది. ఆనందంతోనక్క ఈలపాట అందుకుంది. అలాగే నిద్రలోకి జారుకుంది.

ఎండ చెర్రమంటుంటే కళ్ళు తెరచింది. ఆవులించింది. వల్లు విరుచు కుంటూ లేచింది. కానీ కదలాలంటే నీరసంగా అనిపించింది. అంతలో కోడిపిల్లలు గుర్తుకు వచ్చి నోరూరింది.

"పిల్లల్లారా! జెల్లల్లారా...." ఏనుగంత సత్తువొచ్చింది. గుర్రమల్లే పరిగెత్తింది. అప్పటికే తల్లి తలుపు తీసుకుని బయటకు వచ్చింది. పొద మాటు నుంచి నక్క అమాంతంగా దానిమీద పడిపోదామను కుంది. కానీ కళ్ళు పీకేస్తుం దని భయపడింది. "ముసలి ముండ.... ముదురు డొక్కు..అన్నీ ఎముకలే.... ఛీ! ఎవరు తింటారు..."

## సమయం

"క్షణశః కణశ్చైవ
విద్యా మర్థంచ సాధయేత్" అని ఆర్యోక్తి. ఒక్క నూకను కూడా వ్యర్థపరచకుండా... మనం ఆహారాన్ని ఎలా వినియోగించుకుంటామో... అలాగే ఒక్క క్షణాన్ని కూడా వృధాచేయకుండా మనం కాలాన్ని ఉపయోగించుకుని రాణిస్తే, మన భవిష్యత్ శోభాయమానమవుతుంది. అందుకే సమయ పాలన ఖచ్చితంగా అమలు పరచడం కోసం జపాన్ దేశస్థులు జూన్ 10వ తేదీన సమయపాలన దినంగా భావిస్తున్నారు.

అని వొదిలి పెట్టేసింది.

నక్క అలా చాలా సేపు కూర్చుండి పోయింది. పిల్లలు మాత్రం బయటకురాలా. పొద్దువాలి పోతుంది. ఇంక తల్లి వచ్చిందంటే ఈ రోజుకూడా నక్క నోట్లో కరక్కాయే. అందుకే మెల్లగా తలుపు సందులో నుంచి చూసింది. నోరూరింది. తింటే వీటినే తినాలి. ముదురు డొక్కునేం జేసుకునేది. అనుకుని నక్క గొంతు సవరించుకొని

"పిల్లల్లారా! జెల్లల్లారా! నా పంచరత్నాల్లారా! రండిరా రండి! మీకు మేత తెచ్చాను. తలుపు తీయండ్రా!" అంది.

"ఒక వేళా లేదు పాళాలేదు. మంచి ఆటచెడ గొట్టింది" అంది పెంకిగా పేరు పడ్డ చిన్నపిల్ల.

తలుపు తెరచుకోవటంతోనే లోనికి జొరబడి తలుపేసేసింది. పిల్లలన్నీ బిల బిల మంటూ తల మీద, నడుంమీద, తోకమీద ఎగిరి ఎక్కేశాయి. లోపల ఎంత చీకటిగా ఉన్నా ఇట్టే పట్టేశాయి. ఏమీ ఎరగనట్టే ఉన్నాయి.

చిన్నది నెత్తిమీద ముక్కుతో చిన్నగా పొడవసాగింది. దాన్ని ఎలాగైనా అందుకోవాలని తలని పక్కకి వొంచి నాలుక చాపింది నక్క. నాలుక మీద ఛటుక్కున పొడిచింది పిల్ల. మంటెత్తి పోయింది. ఆ మాత్రం లేకుండా పిట్టమాంసం వస్తుందా! అనుకుంది నక్క. మరలా అందుకోవాలని తల రెండవ వైపు వాల్చి నాలుక చాపింది. టక్కున మళ్ళీ పొడిచింది. ఈసారి కండ పీక్కు వచ్చింది. కిక్కురుమనలేదు. ఎట్లా అంటుంది. పిట్టమాంసం ఊరికే దొరుకుతుందా!? ఈసారి తల పక్కకి వంచి కోడి పిల్లని చూడటానికి ప్రయత్నించింది. కంట్లో పొడిచింది. ఆ కన్ను ఏడ్చింది. రెండో వైపుగా చూడాలని తల తిప్పింది. టక్ మని పొడిచింది. ఆ కన్ను కూడా ఏడ్చేసింది. ఎక్కడివక్కడ అందిన చోటల్లా పొడిచాయి. పొడిచిన చోటల్లా కండలు పీక్కొచ్చాయి. కుయ్యో మొర్రో అంటూ అటూ ఇటూ పరిగెత్తింది. తాడుతో కట్టేసి పొదలో పడేశాయి.

అప్పటికే వెన్నెల వచ్చేసింది. పొద్దు పోతుందని

**రోజంతా పగలే**

**ప్రతి సంవత్సరం జూన్ 21న అత్యధిక పగటి సమయం ఉండేరోజు. ఆర్కిటిక్ వలయంలో ఈ రోజంతా పగలు ఉంటుంది.**

తల్లి ఆదుర్దాగా ఇంటికి వచ్చింది. ఎక్కడ చూసినా రక్తం మరకలు, ఈకలు... చిందర వందరగా ఉంది. చాలా గాబరా పడింది.

"పిల్లల్లారా! జెల్లల్లారా! నా పంచరత్నాల్లారా! రండిరా రండి! మీకు మేత తెచ్చాను. తలుపు తీయండ్రా!" అంది.

రోజూ అలా పిలిచే సరికల్లా పిల్లలన్నీ దానిమీద వాలిపోయేవి. కాని ఈ రోజు కనీసం తలుపు తెరుచు కోకపోయే సరికి తల్లికి కంగారు రెట్టింపయ్యింది, ఏడుపొచ్చింది. ఎంతైనా తల్లి మనసాయె.

"పిల్లల్లారా! జెల్లల్లారా!..." మళ్ళీ పిలిచింది.

"నువ్వు ఎవరో మాకు తెలియదు. మేము తలుపు తియ్యం! నువ్వు మా అమ్మవు కాదు..." అన్నాయి.

నేనేనురా, తలుపు తీయండ్రా అని బతిమి లాడింది. దాని మనసు ఏదో జరిగిందని లబలబ లాడింది.

మళ్ళీ ఎవరన్నా శత్రువు వచ్చాడేమోనని పిల్లలకి భయం.

తల్లే వచ్చిందని తెలిసి సంబరపడ్డాయి.

ఆలస్యం అయినందుకు అలిగాయి.

వొంటరిగా వదిలి వెళ్ళినందుకు మూతి బిగదీసుకున్నాయి. ఎప్పటికో మాట్లాడాయి.

"రేపటి నుంచి నువ్వేం మేతకు వెళ్ళాల్సిన పని లేదులే. మేమే తెచ్చిపెడతాం" అంటూ నక్కను చూపాయి.

"ఒరేయ్! మీరు పిడుగుల్రా" అంది తల్లి.

చచ్చిందా బతికిందా అని చూసింది తల్లి.

తలో పోటు పొడిచాయి పిల్లలు.

'కుయ్యో కుయ్యో' అని అరిచింది నక్క.

"అరె! మీరు వేసిన శిక్షచాలు. ఇక వదలండ్రా" అంది తల్లి.

నక్క దండాలు పెట్టుకుంటూ పరిగెత్తింది. మళ్ళీ తలెత్తి చూస్తే ఒట్టు. ★